195P/32

గౌరవనీయ ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ సమక్షమున,

ఇంటి నెం. 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, లకడీ కపుల్, హైదరాబాదు - 500 004.

తేది. 29-11-2018 న ప్రముఖ వార్తా పత్రికలలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ వారి వార్షిక ఆదాయ అవశ్యకత మరియు 2019-20 సం.పు టారిఫ్ ప్రతిపాదనల ప్రకటనకు స్పందనగా కాత్తి గురుస్వామి నాయుడు [illegible] తండ్రి కె. రామయ్య నాయుడు. 2-33/1 సూరినేనివారిపల్లె, పాకాల (పోస్టు), పాకాల మండలము-517112 చిత్తూరు జిల్లా

అను నాచే సమర్పింపబడిన అభ్యంతరములు / సలహాలు Cell No. 9440703168

1. జతపరచబడి ఉన్నది.
2.
3.
4.
5.

ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారి టారిఫ్ ప్రతిపాదనల మీద అభ్యంతరములు:

1.
2. జతపరచబడి ఉన్నది.
3.
4.
5.

ఎ.పి.ఎస్. పి.డి.సి.ఎల్. కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని పంపిన రుజువును జతపరచడమైనది. అవును / ~~కాదు~~

అభ్యంతర దారు వ్యక్తిగతముగా విన్నవించదలచుకున్నారా? అవును / కాదు

నాకు వ్యక్తిగతముగా విన్నవించుట కొరకు తిరుపతి బహిరంగ విచారణ సమయములో 25 నిమిషములు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

పై తెలిపిన విషయములు అన్నియూ నాకు తెలిసినంత వరకు వాస్తవికమైనవని ధృవీకరించుచున్నాను.

స్థలము: పాకాల

తేది: 17-12-2018

వాది.

K. Guruswamy Naidu (signature)

K. GURUSWAMY NAIDU.
S/o K. RAMAIAH NAIDU.
2-33/1 SURINENIVARI PALLI

Andhra Pradesh Electricity Regulatory Commission
2976
19 DEC 2018

గౌరవనీయ ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ సమక్షమున ఇంటి నెం. 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, లకడికపూల్, హైదరాబాదు - 500004, తేది. 29-11-2018 న ప్రముఖ వార్తా పత్రికలలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ వారి వార్షిక ఆదాయ ఆవశ్యకత మరియు 2019-20 సం. టారిఫ్ ప్రతిపాదనల ప్రకటనకు స్పందనగా శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు వానాద్రి (తండ్రి) కె. రామయ్య నాయుడు, ఇంటి నెం. 2-33/1, సూరినేని వారి పల్లె, పాకాల మండలము, పాకాల సబ్-డివిజన్ పరిధి, చిత్తూరు జిల్లా -517112 వారి సూచనలు మరియు సలహాలు, అభ్యంతరములు గురించి.

1) గృహ వినియోగ విద్యుత్ చార్జీలు వార్షిక వినియోగము 900 యూనిట్ల వరకు ఉన్న గ్రూపు ఎ నందు 0-50 గా ఉన్న స్లాబును 0-100 వరకు పెంచాలి. 70% వినియోగదారులు ఈ పరిధిలో వాడుచున్నారు. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కులాల ప్రాతిపదికముగా 0-100 యూనిట్ల వరకు ఉచితముగా సరఫరా చేయుచున్నారు. కావున గౌరవ కమీషన్ వారు సడలించవలయునని కోరుచున్నాను.

2) విద్యుత్ వినియోగపు బిల్లు / నోటీసు నందు ముద్రించబడిన వివరములకు మీటరు రీడింగ్ నమోదు చేయు వివరములకు ఒకదానికి ఒకటి ఎంత మాత్రము పొంతన లేకుండా నమోదు చేయుచున్నారు. దీని వలన వినియోగదారులకు ఆగమ్య గోచరముగా ఉన్నది. దీనిని మరింత మెరుగు పరచి ఆధునీకరించి వినియోగదారునికి అర్థము అయ్యే విధముగా సదరు బిల్లునందు నమోదుపరచి అందించాలి. సదరు విషయమును గత సం.ము బహిరంగ విచారణలో కూడా విన్నవించియున్నాను. ఇంత వరకు ఎటువంటి పై విషయముపై తీసుకునియుండలేదు. కావున గౌరవ కమీషనరు వారు తగుపైన ఏర్పాట్లు చేయవలయును.

3) గృహ వినియోగము విద్యుత్ బిల్లులు మరియు వ్యవసాయ విద్యుత్ బిల్లలు రెండును కలిపి ఒకే బిల్లు నోటీసునందు నమోదు చేసి ఇస్తున్నారు. సదరు బిల్లులను వినియోగదారులు పొరబాటుగా లేదా వేరే ఇతర కారణముల రీత్యా గడువు తేదీలోపల చెల్లించలేని పక్షములో సరఫరా నిలుపుదల /పునరుద్ధరణ రుసుమును క్షేత్ర స్థాయినందు ఏ మాత్రము వినియోగదారునికి తెలియకుండా అనగా (డి.సి. మరియు ఆర్.సి.లను) బిల్లునందు కలిపి వసూలు చేయుచున్నారు. మరియు వ్యవసాయ సర్వీసులను ప్రతినెల చెల్లించవలసిన నెలసరి చార్జి రూ. 30/- లు ఇందుకు డి.సి. / ఆర్.సి. క్రింద రూ. 100/- లు మీ సేవ కేంద్రముల ద్వారా వసూలు చేయుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో తెలియజేయాలి.

(ద.త్రి.చూ) – 2

K Guruswamy Naidu

4) గ్రామీణ ప్రాంతములో ముఖ్యముగా వ్యవసాయ ఫీడర్లు అస్తవ్యస్తముగా క్రిందికి వ్రేలాడుతూ ప్రమాదపు అంచున ఊగిసలాడుతూ సరియైన కాలపరిమితితో కూడిన పర్యవేక్షణ లేకుండా ప్రమాదాలను ఆస్కారము కలిగించుచున్నది. వీటిని వెంటనే సరిచేసి వ్యవసాయము చేయు రైతుల ప్రాణాలను కాపాడవలయును.

5) గ్రామీణ ప్రాంతములలో సాంకేతిక జె.ఎల్.ఎమ్. లను ఎ.ఎల్.ఎమ్.లు లేని ప్రాంతములలో సదరు పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఈ కారణముగా విద్యుత్ వినియోగదారులు ముఖ్యముగా వ్యవసాయ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనుచూ రైతులు మరణించుచున్నారు.

6) గ్రామీణ ప్రాంతములో ఇదివరకు అమర్చిన హెచ్.వి.డి.ఎస్. పథకము ద్వారా వ్యవసాయ సరఫరా నిమిత్తము డి.టి.ఆర్.లను ఆన్/ఆఫ్ ఎబి స్విచ్ లను తక్షణమే అమర్చవలెను మరియు పాతవాటిని మరమ్మతుకు గురిఅయిన వాటి ఉపకరములను అందించి రిపేరు చేయించి ప్రమాదాల బారినుండి రైతులను కాపాడాలి.

7) గ్రామీణ ప్రాంతములో గ్రామ పంచాయతి పరిధిలో అమర్చిన వీధి దీపాలకు మరియు నీటిసరఫరా మోటార్లకు విద్యుత్ వాడకము మీటర్లు చాలావరకు అమర్చియుండలేదు. మరియు క్రొత్తగా ఏర్పాటుచేసిన ఎల్.ఇ.డి., లైట్లు 24 గంటలు అంటే పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుచున్నాయి. వీటికి వెంటనే మీటర్లు ఏర్పాటు చేసి సదరు విద్యుత్ వాడకమును నియంత్రించుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలెను.

8) ఎస్.పి.డి.సి.ఎల్. పరిధిలోని సబ్ డివిజనల్ పరిధినందు ఏదేని విపత్తులు సంభవించినపుడు గాలి వానలు మరియు ప్రమాదములు జరిగినపుడు వెంటనే కాలయాపన లేకుండా బాగు చేయుటకు అత్యవసర వాహనము, సిబ్బంది మరియు అవసరమగు పరికరములను ఉన్న వాహనమును ఏర్పాటుచేయాలి.

9) గ్రామీణ ప్రాంతములలో వ్యవసాయ సరఫరాకు అమర్చిన డి.టి.ఆర్.లు కాలిపోయిన మరియు దొంగిలించబడిన వాటి స్థానములో సకాలములో అమర్చక పంటలు ఎండిపోవుచున్నవి. వివిధ సాంకేతిక కారణములతో సరియైన రోలింగ్ స్టాకు లేకుండా మరియు ఎఫ్.ఐ.ఆర్. కాపీలు లేవని నెలల కొద్దీ ఎదురుచూస్తున్నారు. మరియు కొన్ని సబ్ డివిజన్ పరిధులలో సదరు డి.టి.ఆర్.లను మార్చుటకు కావలసిన చైన్ బ్లాకులు కూడా లేకుండా రైతులు ఇబ్బందులు పడుచున్నారు. సదరు పరికరములను

(ద.త్రి.చూ) – 3

రైతులు బయట ప్రాంతములలో అధిక మొత్తములో వాటికి అద్దెలను చెల్లించి సమకూరుస్తున్నారు. గౌరవ కమీషనరు వారు పొందు పరచిన టారిఫ్ ఆర్డరు ప్రకారము అమలు జరుగడములేదు. వెంటనే దీనిని పరిష్కరించి వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేయించాలి. సదరు విషయమై గత సం.ము బహిరంగ విచారణలో మీ దృష్టికి తీసుకుని వచ్చినా క్షేత్ర స్థాయిలో ఏలాంటి మార్పు లేదు. సదరు విషయమై గౌరవ కమీషనరు వారు గుర్తించాలి. ఎఫ్.ఐ.ఆర్.తో సంబంధం లేకుండా డి.టి.ఆర్. లను అమర్చి సరఫరాను పునరుద్దరించాలి.

10) గ్రామీణ ప్రాంతములో విద్యుత్ సరఫరా చేయు 11 కె.వి. పింగాణి డిస్కులు, పిన్ ఇన్సులేటర్లు పురాతనమైనవిగా ఉన్నందున వర్షాకాలమునందు తరచూ కాలిపోయి విద్యుత్ సరఫరాకు ఆటంకము ఏర్పడుచున్నది. వీటి స్థానములో ప్రస్తుతము ఉన్న పాలియర్ డిస్కులను ఏర్పాటు చేసి మెరుగైన సేవలు అందించాలి. మరియు డిస్కులు కాలిన వాటిని గుర్తించి మార్చడానికి ఆధునిక సాంకేతికను కనుగొనే విధముగా మేధావులు మరియు శాస్త్రవేత్తల సహాయ సహకారములతో కనుగొని వినియోగదారునికి సత్వరము సేవాఫలాలను అందించాలి.

11) క్రొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు రోజురోజుకూ పేరుకుపోతున్నాయి. గృహాలకు, వాణిజ్య అవసరాలకు, వ్యవసాయమునకు, పరిశ్రమలకు సంబంధించి రోజు వందలకొద్దీ రుసుములు చెల్లించి వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. సదరన్ డిస్కం పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యము ఇస్తున్నట్లు ప్రముఖ వార్తా పత్రిక అయిన ఆంధ్రజ్యోతి నందు తేది. 05-12-2018 న తిరుపతి జోన్ సి.ఇ. గారు వెల్లడించియున్నారు. మూడు జిల్లాలలో 28,700 మంది రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు పెండింగులో ఉండగా ఈ నెల 1 వ తేదీనాటికి 16,610 సర్వీసులు మంజూరు చేశామన్నారు. మిగిలిన 12,150 సర్వీసులను 2019 జనవరి సంక్రాంతిలోపు మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు చెప్పినారు. గత 5 సం.లలో వ్యవసాయ సర్వీసుల కొరకు రుసుములు చెల్లించి వేయి కన్నులతో ఎదురుచూస్తున్న రైతాంగమునకు క్రొత్తగా ఒక తిరకాసును తెచ్చిపెట్టినారు. అంటే క్షేత్రస్థాయిలో వ్యవసాయ కనెక్షన్ కావలసినవారు గూపుగా అంటే ముగ్గురు కానీ

ప్రక్కన పెట్టి వెనుక దరఖాస్తులకు ముందు కనెక్షన్లు ఇచ్చి రైతులను బాధించుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో తెలుపవలెను. మరియు క్రొత్తగా వ్యవసాయ సర్వీసు కనెక్షన్ కావలసినదిగా నలుగురుగానీ అంతకంటే ఎక్కువ రైతులకు కలిపి ఒక డి.టి.ఆర్. బిగించి సర్వీసు ఇస్తామని, క్షేత్రస్థాయిలో అమలుకు ఆంక్షలు పెట్టి రైతులకు ఆకాశములోని చుక్కలను చూపించుచున్నారు. పైన విధించిన ఆంక్షలు క్షేత్రస్థాయిలో అమలుపరచుటకు సాధ్యముకాదు. కారణము ఏమనగా ఒక వినియోగదారుడు మరియొక వినియోగదారునికి కిలో మీటరు దూరములో ఉంటారు. వారు ఏకమై సర్వీసు కనెక్షన్ ను తీసుకోవడము సాధ్యముకాదు. ఇటువంటి ఆంక్షలు పెట్టి కాలయాపన చేయుచూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. తక్షణము ఈ విషయముపై గౌరవ కమీషనరు వారు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే తగుపైన ఆదేశములు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

12) వినియోగదారుల విద్యుత్ వాడకపు మీటర్లను సాంకేతిక సిబ్బంది మార్చునపుడు (రీడింగ్ రాకుండా పనిచేయని) వాటి స్థానములో వినియోగదారునికి ఎంతమాత్రము తెలియపరచకుండా మారుస్తున్నారు. మార్చిన మీటరు యెక్క వివరములను కార్యాలయములోని కంప్యూటరునందు కాడా నమోదుచేయక వినియోగపు బిల్లులు భారీ వ్యత్యాసములతో రెండు నెలలకు మరియు మూడు నెలలకు ఒకేసారి రీడింగ్ వేసి అధిక మొత్తములో వసూలు చేయుచున్నారు. దీనిని వెంటనే నివారించాలి. పాడైన, చెడిపోయిన, కాలిపోయిన మీటర్లు ఎన్ని వాటిని ఏమిచేయుచున్నారు. వాటిని స్క్రాప్ క్రింద వేయగా వచ్చిన పైకమును ఏ పద్దులో జమ చేయుచున్నారు. దయచేసి ఆ వివరములను ఎ.ఆర్.ఆర్. టారిఫ్లో పొందుపరచి, కరెంటు బిల్లులను ఏ విధముగా వినియోగదారుని చరవాణికి సమాచారము పంపుచున్నారో అదే విధముగా మీటర్లను మార్చిన సమాచారమును వినియోగదారుల చరవాణిలకు సమాచారమును పంపవలయును.

13) విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రమాదములో మరణించిన లేదా అంగవైకల్యము చెందిన వారికి ఎక్స్ గ్రేషియా ద్వారా అందరికి ఒకే విధముగా అందించకుండా నష్టపరిహారము ద్వారా అంటే దీనిని వేరుగా చూపి పరిహారము చెల్లించవలయును.

(ద.త్రి.చూ) – 5

[signature]

14) 2019-20 సం.లో ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. యొక్క ఎ.ఆర్.ఆర్. మరియు టారిఫ్ ప్రతిపాదనలో వ్యవసాయ పనియోగ సర్వీసు పది అశ్వ సామర్థ్యమును (10 హెచ్.పి) కి మించిన సర్వీసులను పరిశ్రమల టారిఫ్ ప్రకారము లెక్కించాలని ప్రతిపాదించియున్నారు. ఇది సమంజసముకాదు. కారణము ఏమనగా భూగర్భ నీటి బోర్లు పడమటిజిల్లా మరియు చిత్తూరు జిల్లాలో సుమారు 1000కంటే ఎక్కువ అడుగులనుండి నీళ్లు తోడుటకు కొన్ని సందర్భములలో 10 హెచ్.పి. కంటే ఎక్కువ అశ్వశక్తిని వాడవలసి వస్తున్నది. మీరు తెలిపిన ప్రతిపాదనను ఆమోదిస్తే రైతులు చాలా నష్టపోయే ప్రమాదమున్నది. వ్యవసాయ మనుగడకే ప్రమాదము. కావున వెంటనే సదరు ప్రతిపాదనను ఉపసంహరించుకొనుటకు అవసరమైన చర్యలు తీసు కోవాలి.

15) ఎస్.పి.డి.సి.ఎల్., పరిధిలోని జిల్లాల గ్రామాల పరిధిని భూ గర్భ జల నీటి మట్టము దృష్ట్యా చాలా ప్రాంతములను నిషేధిత జాబితాలో ఉంచారు. ప్రస్తుతము వర్షములు సమృద్ధిగా వర్షించిననూ తద్వారా భూ గర్భ జల నీటి మట్టము సమృద్ధిగా ఉన్న గ్రామాలను సదరు నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు సర్వీసులను మంజూరు చేయాలి.

16) విద్యుత్ వినియోగపు చార్జీలు తగ్గాలంటే గత ఉమ్మడి రాష్ట్రమునందు జరిగిన పి.పి.ఎ.లపై పున: సమీక్ష జరిపి అధిక ధరల కొనుగోలును వెంటనే రద్దు చేయాలి.

17) సాంప్రదాయేతర ఇంధనము అనగా సౌరశక్తి, గాలి మరల వల్ల అందే విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించి అందుబాటులోకి తేవాలి.

18) ఎత్తిపోతల పథకమునకు పరిశ్రమలను అర్ధరాత్రి సమయములో ఎనర్జీ ఎక్స్చేంజి ద్వారా విద్యుత్ కొనుగోలు చేయాలి. తెల్లవారుజామున ఏ సీజనులో చూసినా యూనిట్ ధర రూ. 1-19 ల కన్నా తక్కువ ధరకు దొరకడం దీని ప్రత్యేకత అని తెలియజేయుచున్నాను.

19) యూరప్, అమెరికా, చైనా, జర్మనీ వంటి దేశాల తరహాలో తక్కువ ధరకు దొరికే కరెంటును నిల్వ చేసుకొనే అతిపెద్ద బ్యాటరీలను సమకూర్చుకోవాలి.

20) విద్యుత్ శాఖలో సిబ్బందికి, ఇంజనీర్లకు భారీగా వేతనాలు చెల్లిస్తున్నారు. మండల స్థాయిలో తహాశీల్దారు, ఎమ్.పి.డి.ఒ., డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఒ.లు, జిల్లా స్థాయిలో కలెక్టరు గారు ఇలా ఏ స్థాయిలో చూసినా విద్యుత్ అధికారుల వేతనాలు అధికముగానే ఉన్నాయి. విద్యుత్ శాఖలో డివిజన్ స్థాయి అధికారి (డి.ఇ) వేతనము జిల్లా కలెక్టరు గారి వేతనమునకు ఇంచుమించు సమానముగా ఉన్నది.

(ద.త్రి.చూ) – 6

21) గ్రామీణ ప్రాంతములలో వ్యవసాయమునకు విద్యుత్ సరఫరాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించిన విధముగా పగటి పూట 9 గం.లు నిరంతరాయముగా సరఫరా చేయాలి. కనీసము పగటిపూట 7 గం.లు నుంచి 8 గం.లు అనగా 1 గంట అయినా వ్యవసాయమునకు సరఫరా పెంచాలి. ప్రక్క రాష్ట్రము తెలంగాణానందు విద్యుత్ ను కొని 24 గం.లు వ్యవసాయమునకు సరఫరా చేయుచున్నారు.

22) విద్యుత్ వినియోగదారుల బిల్లులు చెల్లింపులు మీ సేవ కేంద్రముల ద్వారా చెల్లించునపుడు వినియోగదారుని కులమును నమోదు చేసిన తరువాత గానీ పైకము జమ చేయుటకు సాఫ్ట్ వేర్ ను సవరించియున్నారు. కుల ధృవీకరణ అనేది మీ సేవ కేంద్రము వారు ఏవిధముగా సరిచూసుకోవాలి. పొరబాటుగా కుల ధృవీకరణ చేస్తే దానికి ఎవరు బాధ్యత వహించాలి. ఈ సమాచారము ఎస్.పి.డి.సి.ఎల్. సేవా కేంద్రమునందు మాత్రము కులము ప్రామాణికముగా మినహాయించి బిల్లలు జమచేసుకొనుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో గౌరవ కమీషనరు వారు గమనించి తగుపైన ఆదేశములు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

[signature]

K. GURUSWAMY NAIDU.
S/o. K. RAMAIAH NAIDU.
2-33/SURINENI VARI PALLI
PAKALA-MANDAL-517112.
CHITTOOR. Dt. AP.
Cell No. 9440703168